నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 7 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 7, 2023

KHAMMAM

పేజీలు PAGES : 12


## 'రైతుబీమా'తో అన్నదాతలకు ధీమా

- ఏ కారణంతో రైతు మృతిచెందినా ఫ్యామిలీకి రూ.5 లక్షలు
- పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికీ వర్తింపు
- జిల్లాలో ఐదేళ్లలో 4,198 రైతు కుటుంబాలకు రూ.209.90 కోట్ల బీమా సొమ్ము అందజేత
- రైతు కుటుంబాలకు అండగా నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- సాయం చేసిన సీఎం కేసీఆర్‌ను మరువమంటున్న బాధిత కుటుంబాలు





# పరిహారం
# కుటుంబానికి అభయం

వ్యవసాయాన్ని నమ్ముకొని ఆరుగాలం కష్టించే రైతులు. పగలనక రేయనక పంట పొలాలు, చేల వద్దకు పరుగులు. సాగుపై ఉన్న మమకారంతో తమకు ఎటు నుంచి ఏ ప్రమాదం పొంచి ఉందనేది గుర్తించకుండానే సాగు పనుల్లో లీనమయ్యే రైతులు. పాములు, తేళ్లు, విద్యుత్ షాక్, రోడ్డు ప్రమాదాలు ఇలా.. అనుకోని ఘటనల్లో రైతులు ప్రాణాలు కోల్పోవడం. ఇంటి పెద్ద దిక్కు లేని ఆ కుటుంబం పరిస్థితి వర్ణనాతీతం. చదువుకుంటున్న చిన్న పిల్లలు, పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలు.. వారి పరిస్థితి ఏమిటి? ఆ కుటుంబానికి అండ.. ఆసరాగా నిలిచేదెవరు? మేమున్నామంటూ.. రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సీఎం కేసీఆర్.. ప్రమాదవశాత్తు రైతు మృతిచెందితే ఆ కుటుంబం రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో 2018, ఆగస్టు 15 నుంచి 'రైతుబీమా' పథకాన్ని అమలు చేస్తున్నారు. ఒక్కో రైతుకు రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించడంతోపాటు ప్రభుత్వమే ప్రీమియం సొమ్ము చెల్లిస్తోంది. రైతు ఏ కారణంతో మృతిచెందినా సరే మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందుతున్నది. జిల్లాలో ఐదేళ్ల కాలంలో 4,198 రైతు కుటుంబాలకు రూ.209.90 కోట్ల బీమా సొమ్మును అందజేసింది. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతుబీమాతో కొండంత అండగా నిలిచినందుకు బాధిత రైతు కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. - మధిర, నవంబర్ 6

వివరాలు 04లో..



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, చిత్రంలో ఎంపీ నామా, నగర మేయర్ నీరజ, ఏఎంసీ చైర్‌పర్సన్ శ్వేత

## పొంగులేటి, తుమ్మల
# జిత్తులమారి నక్కలు

- చిన్నయసూరి కథలో కరటక దమనకులు అనే నక్కలు వీళ్లే..
- వారి నటనకు ఆస్కార్ అవార్డులూ తక్కువే..
- ఖమ్మం సభలో సీఎం కేసీఆర్ వాళ్లని పోల్చిన విధానం అక్షర సత్యం
- విలేకర్ల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

8వ పేజీలో

## ఉమ్మడి జిల్లాలో..
## మూడోరోజు 24 నామినేషన్లు

- 10వ తేదీ చివరి గడువు
- ముహూర్తం కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు

4



జక్కేపల్లిలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ

4

## బీఆర్ఎస్ గెలిస్తేనే మరిన్ని పథకాలు

కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయి
ఎన్నికలు ముగిసిన వెంటనే 'పాలేరు'లోని ఎస్సీలకు 'దళితబంధు'
ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి
గిరిజనుల అభివృద్ధే కేసీఆర్ ధ్యేయం: చంద్రావతి

## పనిచేసే ప్రభుత్వాన్ని గెలిపించండి

- 60 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించింది
- మ్యానిఫెస్టోలోని పథకాలను సంక్రాంతి నాటికి అమలుచేస్తాం
- కల్లూరు ఎన్నికల ప్రచారంలో సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర

8వ పేజీలో



ముచ్చవరం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



మాట్లాడుతున్న ఎంపీ నామా, పక్కన అభ్యర్థి మదన్‌లాల్

కాంగ్రెస్ 'గ్యారెంటీ'లకు
## ప్రజల్లో విశ్వాసం లేదు

8వ పేజీలో..

- కొణిజర్ల ప్రచారంలో ఖమ్మం ఎంపీ నామా
- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం: బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్